# పులి అలజడి



మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది ఆలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు. కాసిపేట మండలం తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పులి అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల బుగ్గ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే.


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 21 డిసెంబర్ 2025 | ■ 12 పేజీలు


# తప్పుకోవాల్సిందే..!

## సార్.. మారాలి మీ తీరు



■ ప్రభాత సమాచారం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

- అధికార పార్టీ నాయకులకు తొత్తుగా మారిన వైనం.. ■ పట్టించుకోని ఉన్నతాధికారులు
- కింది స్థాయి ఉద్యోగులకు నేరుగానే బెదిరింపులు ■ బెల్లంపల్లి మున్సిపాలిటీలో సమస్యల తిష్ఠ
- చెత్తతో కంపు కొడుతున్న పలు వార్డులు ■ పారిశుధ్య లోపంతో జ్వరాల బారిన ప్రజలు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ■ ప్రజల్లో అసహనం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటిలో నీచ రాజకీయ క్రీడకు తెర లేపారు ఆ అధికారి.. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన ఆ ఉన్నతాధికారే బ్యూరోక్రసీ వ్యవస్థే సిగ్గుపడే పరిస్థితిని తీసుకొచ్చారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఎవరు ఉన్నా.. కార్యనిర్వాహక వ్యవస్థలో పని చేసే వారంతా రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాలి. ప్రజల సంక్షేమమే ఎజెండాగా పని చేయాలి. కానీ బెల్లంపల్లి మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా పరిస్థితులు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కొంత మంది అధికారుల వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. రాజకీయంగా ఒత్తిళ్లకు పాల్పడుతుండడం విస్తుగొల్పుతున్నది. మున్సిపాలిటీలో క్రియాశీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ వ్యవహార శైలి ఇప్పుడు పట్టణవాసుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ అధికారులుగా నిర్వర్తించాల్సిన బాధ్యతలను వదిలి అధికార పార్టీకి నాయకులకు తొత్తుగా వ్యవహరించడం సరికాదని బెల్లంపల్లి పట్టణ ప్రజలు వాపోతున్నారు.

10

## రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత

- సురక్షిత డ్రైవింగ్ ప్రమాదాల నివారణ
- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

3




వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, అందుకు వాహనదారులకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జనవరి 1 నుంచి 31వరకు నిర్వహించ నున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సంబంధిత జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నా ఇంటి ముందు నుంచి.. ఎవరూ వెళ్లొద్దు!

- రోడ్డుపై అడ్డంగా ఎద్దుల బండ్లు..
- చిన్నబుగ్గారంలో ఓడిన సర్పంచ్ భర్త నిర్వాకం
- గ్రామస్థులతో గొడవ ■ పోలీసులపై రాళ్లతో దాడి



వివరాలు 12 లో



## రోడ్డెక్కిన కేజీబీవీ విద్యార్థులు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు



నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం సోమవారం జరగనుంది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పంచాయతీ కార్యాలయాలను ముస్తాబు చేస్తున్నారు. భవనాలకు రంగులు వేసి, ఫర్నిచర్‌ను శుభ్రం చేస్తున్నారు. ఫర్నిచర్ అవసరం ఉన్న చోట కొత్తవి తెప్పిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## పంచాయతీలు ముస్తాబు

## కమ్మేసిన పొగమంచు..

ఆదిలాబాద్ జిల్లాలో శనివారం పొగమంచు ఆవరించి ప్రజలను గిలిగింతలు పెట్టింది. తెల్లవారు జామున నుంచి ఉదయం పది గంటల వరకు పొగమంచు వాతావరణం వీడలేదు. ఓవైపు చలి ఉన్న మరోవైపు మంచును చీల్చుకుంటూ సూర్యుడు లోకానికి వెలుగులు పంచాడు. తనదైన నులి వెచ్చని కిరణాలతో చలి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాడు. పొగ మంచు జిల్లా వాసులను కనువిందు చేసింది. రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, పంట పొలాలు ఎటుచూసినా పొగ మంచు దట్టంగా పరుచుకోవడంతో రోడ్లు పూర్తిగా మసక బారిపోయాయి. మొత్తం మీద పొగ మంచుతో ఆదిలాబాద్ జిల్లా మరో కాశ్మీర్‌లాగా అందాలతో ఆకర్షణీయంగా కనిపిస్తూ మంత్ర ముగ్ధుల్ని చేసింది.



# సురక్షిత డ్రైవింగ్‌తో రహదారి ప్రమాదాల నివారణ

- నిబంధనలు కఠినతరం చేయాలి
- రోడ్డు ప్రమాదాల నిరవాణకు చర్యలు తీసుకోవాలి
- మరణాల రేటు తగ్గించాలి
- జనవరిలో భద్రతా మాసోత్సవాలు
- వీడియోకాన్ఫరెన్సులో మంత్రి పొన్నం ప్రభాకర్







**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డిజి మహేష్ భగవత్ లతో కలిసి హైదరాబాద్ నుంచి రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కలుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధికారులను, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని పేర్కొన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. రహదారులపై తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ, తగు రక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు. ఈ వీసీలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ కేవలం నెల రోజులకే పరిమితం కాకుండా, అనునిత్యం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సగటున రోజుకు 18 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్, సురక్షిత డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించగలుగుతామన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థుల్లో రహదారి నియమాల పట్ల అవగాహన కలిగేలా వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, రక్షణ చర్యలు, సూచికలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని వివరించారు. పట్టణంలో ప్రధాన కూడళ్ళు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రదేశాలలో ప్రమాదాలు నివారించేలా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి లేని వాహనాలను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరచూ రహదారి ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో రక్షణ చర్యలు సూచికలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. అనుకోకుండా రోడ్డు ప్రమాదాలకు గురై, ఆసుపత్రిలో చేరిన వారికి వెంటనే మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా పోలీసు శాఖ త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్‌లు డ్రైవింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మైనర్‌లు వాహనం నడిపి పట్టుబడితే యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్పీ నితికా పంత్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏరాపటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కుగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. అలాగే లైసెన్సులు లేకుండా డ్రైవింగ్ చేయకూడదని చెప్పారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్లు దాచడం, తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నంబర్లు గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. వీలైనంత త్వరగా అన్ని వాహనాల నంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. లేని పక్షంలో వాహనదారులపై ఛీటింగ్ కేసు నమోదు చేస్తామని తెలిపారు.



### గణిత టాలెంట్ పరీక్షలో
# ప్రతిభ కనబరిచిన విద్యర్థినులు

**దండేపల్లి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయిలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.. ఇందులో మామిడిపల్లి విద్యార్థిని అర్చన ప్రథమ స్థానం జశ్విత్ దండేపల్లి విద్యార్థి రెండో స్థానం సాధించారు.. మూడో స్థానంలో మామిడిపల్లి విద్యార్థిని అలిశెట్టి సాత్విక నిలిచారు.. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రాధనోపాధ్యాయులు రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వీరు ఈనెల 30న జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభా పరీక్షకు హాజరుకానున్నారు.. కార్యక్రమంలో పోదాం మండల అధ్యక్షుడు ఏనుగుల రమేష్, కార్యదర్శులు రాజమౌళి, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డీసీసీబీ ప్రత్యేకాధికారి కలెక్టర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో డిసిసిబి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార శాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డిజిఎంలు వెంకటస్వామి, భీమేందర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆత్మరామ్, తదితరులు పాల్గొన్నారు.



### అందరి సహకారంతో
# ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్‌కు
- అభినందనలు తెలిపిన ఎంపీడీవోలు

**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్‌ను అన్ని మండలాల ఎంపీడీవోలు శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. ఎంపీడీవో లు పుష్పగుచ్ఛాలను అందిస్తూ, శాలువులతో సన్మానించారు. అలాగే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌ను కూడా ఎంపీడీవోలు శాలువాతో సన్మానించారు. మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఎంపీడీవోలు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం గొప్పదని, కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని వారు అభిప్రాయ పడ్డారు. అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవోలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓలు లక్ష్మీకాంత్, గజానన్, నీరజ్ కుమార్, రాధ, అరుణ, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబవుతున్న జీపీ కార్యాలయాలు

**జన్నారం, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యాలయాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులతో 22న ప్రమాణ స్వీకారం చేయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మండలంలోని బాదంపల్లి గ్రామపంచాయతీని కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యంలో సున్నాలు వేయిస్తున్నారు. 22న నూతన సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మీరాజం, పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సుష్మా భూమేష్‌తో సహా 29 గ్రామపంచాయతీలలో సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పలు పంచాయతీలను కూడా అధికారులు ముస్తాబు చేశారు.



# పంట దిగుబడి రాలేదని రైతు ఆత్మహత్య

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
పంట దిగుబడి రాక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ మండలంలోని ఇదూలవాడ గ్రామానికి చెందిన ఉప్పరి లచ్చయ్య(56), చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లచ్చయ్య తనకున్న పొలంలో పత్తి పంట సాగు చేయగా.. అధిక వర్షాల కారణంగా అనుకున్న స్థాయిలో దిగుబడి రాక.. పంటకు పెట్టిన పెట్టుబడి ఖర్చు రాదని వేదనతో తరుచూ మద్యం సేవించేవాడు. ఇదే క్రమంలో శుక్రవారం రాత్రి గ్రామ శివారులోని ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.






# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- సురక్షిత డ్రైవింగ్ ప్రమాదాల నివారణ
- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత మాసోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్




**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణ లో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీ లలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపి నట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థుల ను, యువతను, వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మాట్లాడుతూ, వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్



**వాంకిడి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
పోలీసు అధికారులు విధి నిర్వహణలో ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని ఎస్పీ నితికా పంత్ అన్నారు. వాంకిడి పోలీసు స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్‌హెచ్‌వో మహేందర్, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంధిక కార్యకలాపాలు అక్రమ రవాణా మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషనకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో ప్రజలతో మరాయదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లాండ్ ఆర్డర్ విషయంలో రాత్రి పూట పర్యవేక్షణ, పికెటింగ్, పెట్రోలింగ్‌కు కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. ఎస్పీ వెంట సీఐ సత్యనారాయణ ఉన్నారు.





## క్షయ వ్యాధిగ్రస్తులు..

# తప్పకుండా మందులు వాడాలి

### మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ

**జన్నారం, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
వివిధ వ్యాధులతో బాధపడేవారు క్రమం తప్పకుండా మందులు వాడాలని జన్నారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డా.ఉమా శ్రీ సూచించారు. జన్నారం మండలం ఇందన్పల్లి గ్రామంలో శనివారం టీవీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టీబీ వ్యాధి గుర్తింపు అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జ్వరం, దగ్గుతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. బాధితులకు ఉచితంగా 100 మందికి ఎక్స్‌రే, 35 మందికి థెమడ పరీక్షలు, 62 మందికి సిఫిలిస్ వ్యాధి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి సురేశ్, ఎస్టిఎస్ ఆంజనేయులు, హెచ్ఐవి కౌన్సిలర్,లక్ష్మి వసంత, పోచయ్య నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం కొట్లాట

# ఒకరికి కత్తిపోట్లు

**గాదిగూడ, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
గాదిగూడ మండలం మేడిగూడ గ్రామంలో శనివారం భూతగాదాల్లో ఒకరిపై కత్తితో దాడి జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామ్ సిందే, ఆకాష్ సిందే అన్నదమ్ముల కొడుకులు. భూమి విషయంలో ఇద్దరూ గొడవపడ్డారు. గొడవ పెరగడంతో ఆగ్రహానికి గురైన ఆకాష్, రామ్ సిందేపై కత్తితో రెండు చోట్ల పొడిచాడు. బాధితుడి భార్య విజయమాల ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రణయ్ కేసు నమోదు చేశారు.

## గ్రూప్-3 ఉద్యోగం

# సాధించిన రైతుబిడ్డ

**సారంగాపూర్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**



మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన దాసరి పవన్ రైతు బిడ్డ గ్రూప్-3 రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం సాధించారు. దాసరి రమణయ్య వ్యవసాయం, లక్ష్మీ బీడీలు చుట్టూతు కుమార్తె ప్రసన్న, కుమారుడు పవన్ కుమార్‌ను చదివించారు కుమార్తె ప్రసన్న ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సాధిందించింది. కుమారుడు పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం టీజీపీ ఎస్సీ గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన జాబితాను ప్రకటించింది. మొదటి ప్రయత్నంలో నే ఈ విజయం సాధించినట్లు పవన్ తెలిపారు. గ్రూప్-2లో ఒక్క మార్క్‌తో ఉద్యోగం కోల్పోగా గ్రూప్-3లో హైదరాబాద్ లోని టీజీపీ ఎస్సీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు.

# ‘మీ డబ్బు- మీ హక్కు’పై అవగాహన

**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
సంవత్సరాలకొద్దీ బ్యాంకుల్లో నిల్వ ఉన్న డబ్బులు అసలైన అర్హులకు చేరేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, చాలా ఏండ్లుగా బ్యాంకుల్లో ఉపసంహరించబడని నగదు అసలైన లబ్ధిదారులకు అందించేందుకు ‘మీ డబ్బు- మీ హక్కు’ అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకుల్లో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు ఎన్నో ఏండ్లుగా ఉపసంహరించుకోకుండా ఉన్నాయని, వాటిని నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ నగదు ఉపసంహరణ అంశంపై ప్రజల్లో అవగాహన కలిగేలా బ్యాంకు అధికారులు ప్రత్యేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ఖాతాల్లో ఎంత నగదు ఉపసంహ రించకుండా ఉందో గుర్తించి, ఆ ఖాతాలకు ఎవరైతే అర్హులు ఉంటారో వారికి ఆ



ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఈఎఎఫ్ ఖాతాల నగదు మొత్తం లబ్ధిదారులు ఉపసంహరించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పలువురి అర్హులకు ఈ కార్యక్రమంలో భాగంగా నగదు ఉపసంహరణకు సంబంధించి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్బిఐ ఎల్డిఓ- ఏజీఎం రాములు, టీజీబీ ప్రాంతీయ మేనేజరు నవీన్, ఎస్ఎల్ బిసి ఏజీఎం. డిసి చారి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**పనులు పూర్తయిన వాటిని వెంటనే ప్రారంభించాలి**

**ప్రోటోకాల్ పాటిస్తూ, ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలి**

**వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ఇంజనీరింగ్ శాఖల విభాగాల్లో పురోగతిలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్మాణంలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల వారిగా అనుమతులు లభించిన, పనులు ప్రారంభించిన, చివరి దశకు చేరిన, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాల కల్పన పనుల వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లభించి, పనులు ప్రారంభించనట్లయితే వెంటనే పనులు ప్రారంభించి సమయానికి పూర్తిచేయాలని తెలిపారు. పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా ప్రజలకు ఆయా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాల అదనపు తరగతులు, మరమ్మత్తుల పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నీటిపారుదల శాఖ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తుల వంటి పనులను కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. చేపట్టిన పనులన్నింటినీ నాణ్యవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ నివేదికలను అందిస్తూ ఉండాలని అన్నారు. పనులు పూర్తయిన వాటిని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ప్రోటోకాల్ పాటిస్తూ, ఈ ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ టాయిలెట్
# పనులు ప్రారంభం

**బెల్లంపల్లి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి రూరల్ బస్టాండ్ వద్ద రూ.10లక్షలతో బయోమెట్రిక్ టాయిలెట్ నిర్మాణ పనులు చేపట్టారు. బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ శనివారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇక్కడ తొలుత ఇతర కట్టడాలు, ఆటో స్టాండ్ ఉండేది. ప్రజల సౌకర్యార్థం వాటిని తొలగించి బయోమెటిక్ టాయిలెట్‌ను నిర్మాణాన్నీ చేపట్టారు. అభ్యంతరం చెప్పిన ఆటో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను వ్యతిరేకిస్తూ, ఆటో ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. అరెస్టు చేసిన ఆటోడ్రైవర్ సంఘం నేత రాంకుమార్‌ను విడుదల చేయాలని రోడ్డుపై రాస్తారోకో చేశారు. టాయిలెట్‌ను మరోచోట నిర్మించాలని, ఆందోళన చేపట్టారు. సీఐ శ్రీనివాసరావు ఇలా ఆందోళన చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, ఆటో స్టాండ్ విషయమై అధికారుల్ని అడిగాలని నచ్చచెప్పి ఆందోళన విరమింప చేశారు. డ్రైవర్ సంఘం నేతను విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



## విపత్తు నిర్వహణ మాక్
# ఎక్సర్సైజ్ ఏర్పాట్ల పరిశీలన



**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 22 సోమవారం, జిల్లాలో నిర్వహించబోయే విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను పలువురు అధికారులు పరిశీలించారు. జీఎన్ఆర్ కాలనీలో, ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రదేశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం జీఎన్ఆర్ కాలనీతో పాటు, జిల్లా వివిధ ప్రాంతాల్లో కూడా నిర్వహించబడనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రభాకర్, శివాజీ, సిపిఓ జీవరత్నం, డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, స్వాతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గాడ్గే బాబా, భీమా భాయ్‌ల వర్ధంతి

**వాంకిడి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శనివారం స్వచ్ఛ భారత్ పితామహుడు వాగ్గేయ కారుడు సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి,అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తల్లి భీమ బాయ్ 139వ వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుద్ధ వందన చేసి వారి గత స్మృతులను గుర్తు చేసుకొన్నారు. గాడ్గే బాబా తనంజీవితంలో స్వచ్ఛత కు పెద్ద పీట వేయగా,భీమబాయి అంబేద్కర్ని చదివించడంలో చేసిన కృషి నేటికి ఆదర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతి రావు పూలే ల తర్వాత గాడ్గే బాబా ను అభివర్ణిస్తారని ఆయన అన్నారు. గౌరవ అధ్యక్షుడు జయరాం ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి



గొప్ప వ్యక్తినీ భారత దేశానికి అందించిన భీమ బాయి నేటి తల్లులకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, ప్రతాప్,సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, కోశాధికారి నాగ సేన్ ఉప్రే, మాలిసంఘం నాయకులు నానాజీ, దినేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పెరుగు జయంత్ కుమార్, విఠల్, రమేష్, బల్వంత్ ఉప్రే,అరుణ్, ప్రశాంత,తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై
# రైతులకు అవగాహన కల్పించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖఅధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యూరియా యాప్ వినియోగంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సులభంగా యూరియా పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకు ఈ యాప్‌పై ఖచ్చితంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా తమకు కావల్సిన యూరియా పొందగలుగుతారని అన్నారు. యాప్ వాడకంలో రైతులకు సహాయపడాలని చెప్పారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ, ఎంత మొత్తంలో అందుబాటులో ఉందో సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఉండాలని తెలిపారు. వారు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం ను బట్టి మాత్రమే రైతులు యూరియా వినియోగించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. అధిక మోతాదులో యూరియా వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలని తెలిపారు. యూరియా వినియోగం శాస్త్రీయంగా ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల పొందే ఆర్థిక లాభాలను రైతులకు వివరించి, పెద్ద మొత్తంలో రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఎస్ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్యేక అవసరాల పిల్లల కోసం భవిత కేంద్రం

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**
**భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లల విద్య, మానసిక, సామాజిక అభివృద్ధికి ఉపయోగకరం..**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్య, తెరపి, మార్గదర్శక సేవలు అందించేందుకు భవిత కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిత కేంద్రం ప్రత్యేక అవసరాల పిల్లల విద్య, మానసిక, సామాజిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి, వారికి తగిన సహాయం అందించడమే భవిత కేంద్రాల లక్ష్యమని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జ్ విద్యాధికారి మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్‌లో భాగంగా భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, అకడమిక్ సపోర్ట్ అందించడం జరుగుతుందని, పిల్లలను ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రత్యేక అవసరాల పిల్లవాడికి భవిత కేంద్రం సేవలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. తల్లిదండ్రుల సహకారంతో పిల్లల భవిష్యత్తును మరింత బలపరిచేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## స్వచ్ఛ్ ఎవం హరిత్ విద్యాలయ
# రేటింగ్‌లో జిల్లా పాఠశాలలు



**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ్ ఎవం హరిత్ విద్యాలయ రేటింగ్-2025-26 కార్యక్రమంలో జిల్లాలోని పాఠశాలలు ప్రతిష్టాత్మక గుర్తింపు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక గుర్తింపు పొందిన పాఠశాలల ప్రతినిధులకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి తో కలిసి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ నిర్వహించిన రేటింగ్ కార్యక్రమంలో జిల్లాలోని సావర్ఖడే గ్రామ ప్రధానమంత్రి శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చిన్న రాసిపెల్లి గ్రామంలోని ప్రధానమంత్రి శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెబ్బెన, కౌటాల మండలాలలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, దహేగాం మండలం రాంపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కాగజ్‌నగర్‌లోని అరుణోదయ ఉన్నత పాఠశాలలు ప్రత్యేక గుర్తింపు సాధించాయని తెలిపారు. విద్యా సంస్థలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, హరిత జీవన విధానాలపై విద్యార్థులలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని, స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో బాధ్యతాయుత పౌరులుగా మారే లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. నీటి వినియోగంలో మిత వ్యయం, మరుగుదొడ్ల నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రవర్తన మార్పు, మిషన్ లైఫ్ కార్యక్రమాల అమలులో పాఠశాల అత్యుత్తమ ప్రమాణాలు సాధించి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సి ఎం ఓ కటుకం మధుకర్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకే
# ఓసీల రాజకీయం

**ముథోల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకే ఓసీలు రాజకీయం చేస్తున్నారని, ముథోల్ తాలూకా మున్నూరు కాపు బీసీ నాయకులు ఆరోపించారు. శనివారం పట్టణంలోని తాలూకా మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముథోల్ తాలూకా గొల్లమాడ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో అవకతవకలు జరిగాయి అంటూ ఓసీ నాయకులు విలాస్ గాదెవార్, పడకండి రమాదేవి బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు రాజకీయం చేస్తున్నారన్నారు. కౌంటింగ్ సమయంలో అధికారుల సమక్షంలోనే విజేతను నిర్ణయించారని, మళ్లీ అవకతవకలు జరగాయని అనడం బీసీల ఐక్యతను దెబ్బతీయడానికే అన్నారు. ఈ సమావేశంలో వై.మల్లేష్, ఆర్.పోశెట్టి, ఏ.సంజీవ్,నరసయ్య,దేవిదాస్ ఉన్నారు.

## ఎట్టకేలకు పులిని బంధించిన
# అటవీశాఖ అధికారులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
సరిహద్దు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలో ఇద్దరు వ్యవసాయ కూలీలను దాడిచేసి హత మార్చించిన పెద్ద పులిని ఎట్టకేలకు శనివారం అక్కడి అటవీ శాఖ అధికారులు బంధించారు. చంద్రపూర్ జిల్లాలో ఈ మధ్యకాలంలో ఈ పులి మ్యాన్ ఈటర్ గా మారింది. తరుచూ అక్కడి ప్రజలపై దాడి చేస్తూ ఇద్దరిని బలికొనడంతో పులిని పట్టుకోవాలని ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో పులిని అటవీ అధికారులు పట్టించుకోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన

## ప్రతీ రైతు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి



**తాండూర్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
యూరియా బుకింగ్ యాప్‌పై రైతులు అవగాహన కలిగి ఉండాలని తాండూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి కే సుష్మ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా కోసం రైతులు ఇంట్లో కూర్చొని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని యూరియా సంచులను బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రతి రైతు ప్రస్తుతం జిల్లాలోని అన్ని షాప్‌లలో బుక్ చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. యూరియా బుకింగ్‌లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ, డీలర్స్ గానీ సంప్రదించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శంకర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ లతో కలిసి తహసిల్దార్లు, చర్చ్‌ల ఫాదర్లు, సంబంధిత శాఖల అధికారులతో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన క్రిస్మస్ వేడుకలను శాంతియుత వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రిజిస్టర్డ్ చర్చ్‌కు సున్నం, విద్యుత్ దీపాల కొరకు రూ.30 వేలను అందిస్తుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో కాగజ్ నగర్, కౌటాల, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఆసిఫాబాద్, రెబ్బెనలలో 4 చోట్ల వేడుకలను నిర్వహించేందుకు 4 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఈ నీతులను సంబంధిత తహసీల్దారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, రెబ్బెన, కాగజ్‌నగర్, కౌటాల తహసీల్దారు, చర్చ్‌ల ఫాదర్లు, అధికారులు పాల్గొన్నారు.




## పేరుకే మున్సిపాలిటీ..
# అభివృద్ధి మాత్రం శూన్యం

### అధికారులను ప్రశ్నించిన బీజేపీ నాయకులు

**ఖానాపూర్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మున్సిపాలిటీ అధ్వానంగా తయారైందని మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి పట్టణంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా పట్టణంలోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆ పార్టీ తరపున అధికారులకు విన్నవించారు. ఇప్పటికీ రెండు పాలకవర్గాలు కాలం అయిపోయినప్పటికీ స్థానిక నాయకులు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వంలోకి జంపు జిలానిలుగా మారుతున్నారు తప్ప ఏ ఒక్క నాయకుడు స్థానిక అభివృద్ధి పట్టించుకున్న పాపాన పోలేదని వారు ప్రశ్నించారు. పట్టణ అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు వాపోయారు. ఇటీవల కాలంలో అభివృద్ధి కోసం రూ 15 కోట్లు వచ్చాయని చెప్పినా అధికారులు నాయకులు ఒక్క పైసా రాక పట్టణంలోని ప్రధాన రహదారి, అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయకపోగా, అధ్వానంగా తయారై దుమ్ము, ధూళి, కోతులు, పందులు, కుక్కలు, పశువు,ల తో ప్రజలు సహవాసం చేయాల్సి వస్తుందని వారు తీవ్ర మనోవేదన వెల్లడించారు. మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అభివృద్ధి లేకపోగా ఇంటి పన్ను ఇతర పన్నులు బలవంతంగా వసూలు చేస్తూ లేకపోతే ఇంటికి తాళాలు వేస్తామని బెదిరిస్తూ అధికారులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నారని వారు ఆరోపించారు .పట్టణంలో వందల సంఖ్యలో కోతులు గుంపులు తిరుగుతుండగా వాటికి భయపడి ఎంతోమంది మృత్యువాత పడ్డ కూడా అధికారులు నాయకులు చలనం లేనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మురికి కాలువల పరిస్థితి మరింత దారుణంగా ఉండి దోమలతో సహజీవనం చేయాల్సి వస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ ,పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ ఉపాధ్యక్షులు జట్టి సురేందర్, మాదాసు మురళి, ఆసం సాయి, పిట్టల భూమన్న, పోల్సాని అనిల్ రావు ,సందుపట్ల శ్రావణ్, రాపల్లి రవీందర్, గోదాపురం సందీప్, అడిదేల మహేష్, కాలేరి రాజేందర్, మేకల నరసయ్య, రేండ్ల శంకర్, తదితరులు ఉన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన



**జన్నారం, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
యూరియా బుకింగ్ ఆప్ పై కామన్పల్లి గ్రామంలో శనివారం రైతులకు అవగాహన కల్పించటం జరిగిందని కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ సయ్యద్ అక్రమ్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూరియా కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా సునాయసంగా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆప్ తీసుకురావటం జరిగిందన్నారు. తమ సెల్ ఫోన్లలో నుంచి రైతులు ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ ఆప్ డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబరు, పట్టా పాస్బుక్ ఓటీపీ ద్వారా లాగిన్ అయి సాగు చేసిన పంట నమోదు చేసి డీలర్ సెలెక్ట్ చేసుకొని బుకింగ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు యాప్ ద్వారా మాత్రమే యూరియాను కొనుగోలు చేయవచ్చన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు రామటేంకి రాజేష్, గుర్రం గోపాల్ రెడ్డి,కళ్ళెం రవీందర్ రెడ్డి, కోన శ్రీను, సంగ లక్ష్మయ్య, రాసమల్ల రమేష్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకులు ఎంబడి మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు కఠినతరం చేయాలి

- సురక్షిత డ్రైవింగ్ ప్రమాదాల నివారణ
- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత మాసోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, శాంతి భద్రతల డిజిపి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్. పి.లు, అదనపు కలెక్టర్లు, రవాణా, ఇంజనీరింగ్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య, విద్య శాఖల అధికారులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులతో రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రహదారి భద్రతా మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, 2026వ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి జిల్లాలో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రమాదం వలన మనిషి మరణం/ క్షతగాత్రులు అయితే కుటుంబం ఆర్థికంగా చిత్రమవుతుందని, ఇలాంటి అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రహదారి, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా తెలియజేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన వెంటనే శతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించే విధంగా ప్రజలలో సామాజిక బాధ్యత పై చైతన్యం తీసుకురావాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, రవాణా, రహదారులు భవనాలు, మున్సిపల్ శాఖల అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలను నెల రోజుల పాటు నిర్వహించేందుకు కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటామని, రహదారి నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాలను ప్రతి నెల నిర్వహించి అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నామని, పాఠశాలలు, కళాశాలలలో రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆటో, ట్రాక్టర్, లారీ డ్రైవర్లకు సమావేశాలు నిర్వహించి తగు సూచనలు ఇస్తున్నామని ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతీయ రహదారి ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రహదారి భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బ్లైండ్ విజన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** దృష్టిలోపం ఉన్నవారికి భారత్ డైనమిక్ లిమిటెడ్ (భారత రక్షణ మంత్రిత్వ శాఖ), బ్లైండ్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కళ్ళజోడు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్పీ నితికా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ లతో కలిసి హాజరై 26 మంది దృష్టిలోపం ఉన్నవారికి స్మార్ట్ విజన్ కళ్ళజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ రంగంలో ఎంతో అనుభవం ఉన్న భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో బ్లైండ్ విజన్ ఫౌండేషన్ వారు సామాజిక బాధ్యతలో భాగంగా దృష్టిలోపం ఉన్నవారికి కళ్ళజోడు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కళ్ళజోడు ధర రూ.40 వేలు ఉంటుందని, ఇవి ఎ. ఐ. సాంకేతికత ఆధారంగా బెంగళూరుకు చెందిన జాతీయ సంస్థ ఎస్.హెచ్.జి. టెక్నాలజీ ద్వారా తయారు చేయబడ్డాయని తెలిపారు. ఈ కళ్ళజోళ్లను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ముందుకు వచ్చి చూపులేని అభాగ్యులను ఆదుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.




## ఐటీ కంపెనీ పోస్టర్స్ ఆవిష్కరించిన కలెక్టర్

**మంచిర్యాల, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల పట్టణంలోని శ్రీ.శ్రీ నగర్‌లో వీ మార్ట్ వద్ద ప్రారంభించనున్న ఐటీ కంపెనీ, సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ సెంటర్, స్టార్ట్ అప్‌కి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తన చాంబర్‌లో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మోతే శరత్ చంద్ర, సైకాలజిస్ట్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ లతో కలిసి ఆవిష్కరించారు. మంచిర్యాలలో ఈ తరహా ఐటీ టూల్స్‌తో ప్రారంభించనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్సెస్, ఎమ్ బేడెడ్ సిస్టమ్స్, రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సాఫ్ట్ వేర్ స్కిల్ డెవలప్ మెంట్ సదుపాయాలతో ప్రారంభించడం అభినందనీయమన్నారు.

## మెడికల్ హెల్త్ కోఆర్డినేటర్‌గా రాజ్‌కుమార్

**బెల్లంపల్లి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొత్తపల్లి రాజ్ కుమార్ (శ్యామ్) డాక్టర్స్ సెల్, మెడికల్ హెల్త్ వింగ్ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామక ఉత్తర్వులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ కేర్ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ జారీ చేశారు. పార్టీని బలోపేతం చేయడానికి, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, నాయకత్వాన్ని నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తారని రాజ్ కుమార్ తెలిపారు. హెల్త్ వింగ్‌లో చోటు కల్పించినందుకు ప్రజా ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి మరింతగా తోడ్పడతారని కొత్తపల్లి రాజ్ కుమార్‌కుబాధ్యతలు అప్పగించినట్టు రాజీవ్ తెలిపారు. హెల్త్ వింగ్‌లో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించినందుకు రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా 'కోతి' దేవుడి జాతర

### మహారాష్ట్ర, సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** ఊర్లలో శివాలయం చూసుకుంటారు.. రామాలయం చూసుంటారు.. ఆంజనేయ స్వామి ఆలయాలూ చూసుంటారు. కానీ, కోతి దేవుడి ఆలయం ఎప్పుడైనా.. ఎక్కడైనా చూశారా? చూడకపోతే మీరు నిర్మల్ జిల్లాలోని ధర్మారం గ్రామానికి వెళ్లాల్సిందే. అవును, ఈ ఆలయమే ఇక్కడ చాలా స్పెషల్. ఆ ఊర్లో కోతి దేవుడి ఆలయం నిత్య పూజలతో అలరారుతోంది. అంతేకాదు.. ఏడాదికోసారి పెద్ద జాతర కూడా జరుగుతుంది. ఈ జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. మరి ఆ కోతి దేవుడి ఆలయం ఎప్పుడు కట్టారు.. అసలు కోతి దేవుడి స్టోరీ ఏంటి.. ఆ ఆలయం ప్రత్యేక ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం.. లక్ష్మణ చాంద మండలంలోని పీచరా ధర్మారం గ్రామంలో కోతి దేవుని గుడి ఉంది. ప్రతి ఏటా నిర్వహించినట్లే ఈ ఏడాది కూడా కోతి దేవుని జాతర కన్నుల పండుగ జరిగింది. గ్రామంలో ఒక కోతి మరణిస్తే దానికి సమాధి అనంతరం ఈ ఆలయం నిర్మించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 1976లో గ్రామస్థులంతా వానరానికి ఆలయాన్ని నిర్మించి ఏటా పూజలు నిర్వహించడం అనవయితీగా వస్తుంది. ఈ జాతరకు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలే కాకుండా ప్రక్కనగల మహారాష్ట్ర, సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతమంతా సందడిగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, అన్నదాన కార్యక్రమం, స్వామి వారి దర్శనం ఏర్పాటు చేశారు. పది సంవత్సరాల కిందట నిర్వహించిన జడ కొప్పు కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం అదిలాబాద్ సెంట్రల్ గార్డెన్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే,ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.. అంతకుముందు పలువురు పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ పనితీరుపై సుదీర్ఘమైన అనుభవం ఉంటుందని, వారి సలహాలు ఎంతో విలువైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా విజయ్

**మందమర్రి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** మందమర్రి మార్కెట్‌లోని వ్యాపార సంఘం శనివారం నిర్వహించిన మార్కెట్ కమిటీ అధ్యక్ష ఎన్నికలో ప్రత్యర్థి మాయ రమేష్‌పై తమ్మిశెట్టి విజయ్ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించాడు. మందమర్రి మార్కెట్‌లో మొత్తం వ్యాపారస్థుల 511 ఓటర్లు ఉండగా.. 482 ఓట్లు పోలయ్యాయి. ఇందులో తమ్మిశెట్టి విజయ్ 300 ఓట్లు రాగా,మాయ రమేష్‌కు 169 ఓట్లు మిగిలిన 13 చెల్లని ఓట్లు గా ప్రకటించారు. విజయ్‌ను విజేతగా మార్కెట్ ఎలక్షన్ కమిట్ ప్రకటించింది. విజయ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ మార్కెట్ పురవీధుల గుండా బాణసంచాకాల్చి చప్పులతో ఊరేగింపుగా విజయ్ సహచరులు, తోటి వ్యాపారస్థులు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



# పాఠశాలలకు సైన్స్ కిట్ల పంపిణీ

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** డ్రీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలలకు సైన్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారితో కలిసి ఎంపికైన పాఠశాలలకు సైన్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులతో ప్రయోగాలు చేయించడం వలన అభ్యాసనా ఫలితాలు చిరస్థాయిగా ఉంటాయని, వార్షిక పరీక్షలలో మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు సైన్స్ కిట్లను డ్రీమ్ ట్రస్ట్ వారు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ ట్రస్ట్ ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమానికి దాతల చేయూత

**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలోని పోచంపాడు వృద్ధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు చేయూతనందించేందుకు శనివారం పలువురు దాతలు ముందుకు వచ్చారు. నిర్మల్‌లోని ప్రముఖ వ్యాపారవేత్త మంత్రి రాజగోపాల్ వారి మిత్రుడు వినోద్ చింతావార్ పోచంపాడ్‌లోని వృద్ధుల కొరకు సింటెక్స్ వాటర్ ట్యాంక్, వేడి నీటి కోసం గీసర్ ఏర్పాటు ఏర్పాటు చేశారు దాతలను నిర్వాహకులు అభినందించారు.

## కోతి దేవుని ఆలయంలో

# ఎమ్మెల్యే ఏలేటి పూజలు

**లక్ష్మణచాంద, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** లక్ష్మణచాంద మండలం ధర్మారం గ్రామంలో కోతి దేవుని ఆలయాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, మాజీ ఎంపీపీ అద్వాల రమేష్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జమాల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మల్లేష్, శంకర్, పీచర సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ వినీత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 29వ తేదీ నుండి ప్రజావాణి యధాతధం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ ఈ నెల 29వ తేదీ నుండి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక

# వసతుల కల్పనకు చర్యలు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇంచార్జీ విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఇన్స్పెక్షన్ ప్యానల్ టీం సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రధానమంత్రి శ్రీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇన్స్పెక్షన్ ప్యానల్ టీం సభ్యులు ప్రతి పాఠశాలను సందర్శించి అవసరమైన అంశాలపై నివేదిక రూపొందించి అందించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యుదీకరణ, త్రాగునీరు, ప్రహరీ గోడ, వంటశాల, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో మధ్యాహ్న భోజనం అమలు, ప్రతి పాఠశాలకు



ఆటస్థలం ఉండేలా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు రహదారులు భవనాల శాఖ అధికారులతో నివేదికలు అందించాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 100 శాతం హాజరు ఉండేలా పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తమ నివేదికలో పొందుపరిచి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మానిటరింగ్ కోఆరిడ్నేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీం ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎట్టకేలకు శిశుమందిర్

# రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

### విస్తరణ పనులు తగ్గించాలని ఆందోళన
### కూల్చివేతలు చేపట్టిన అధికారులు
### పోలీసు బందోబస్తు మధ్య రోడ్డు పనులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో శిశుమందిర్ రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయి. పోలీసుల పహారా మధ్య రోడ్డు విస్తరణ పనులను శనివారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. 60 ఫీట్ల వెడల్పుతో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను నిర్వాసితులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వ్యాపారుల నిరసనల మధ్యనే అధికారులు వెడల్పు పనులను చేపట్టారు. వ్యాపారులు ఎంత అభ్యంతరం చెప్పినా అధికారులు తమపై తాము చేసుకుంటూ పోయారు. దీంతో వ్యాపారులు జేసీబీ యంత్రాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. రోడ్డు విస్తరణ పనులను 40 ఫిట్లకు కుదించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ తో వాదించారు. అందుకు ఆయన ససేమీరా అన్నారు. ప్రకటించి ప్రకారం రోడ్డు విస్తరణ పనులను 60 ఫీట్లకు తగ్గకుండా చేపడతామని ఖరాకండిగా చెప్పారు. వ్యాపారులు 40ఫిట్స్ తో చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనులను తగ్గించడం తన పరిధిలో లేదని కమిషనర్ రమేష్ తేల్చి చెప్పారు. 24 గంటలు (ఒకరోజు టైమిస్తున్న రోడ్డు విస్తరణ పనులకి సహకరించాలని వ్యాపారులకు ఆయన నచ్చచెప్పారు. మీరు ఇలానే అడ్డుకుంటే రేపటినుంచి పోలీసు బందోబస్తు మధ్య రోడ్డు విస్తరణ పనులను పూర్తిస్థాయిలో చేపడుతామని స్పష్టం చేశారు. దీంతో వ్యాపారులు చేసేదేమీలేక ఆందోళను విరమించారు. అప్పటికే అధికారులు శిశుమందిర్ పాఠశాల ప్రహరీ గోడను కూల్చివేశారు. రోడ్డు విస్తరణ పనును సవ్యంగా జరిగేందుకు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాండూర్ సీఐ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్, ఎస్సైలు, పోలీసు బందోబస్తు నిర్వహించారు.





# విధి నిర్వహణలో పోలీసులు బాధ్యతగా వహించాలి : ఏఎస్పీ కాజల్ సింగ్

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠినంగా వ్యవహరించాలని ఏఎస్పీ కాజల్ సిం గ్ పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్పీ సిబ్బంది విధులను, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరును పరిశీ లించారు. పోలీస్ స్టేషన్ ఆదరణను పరిశీలించి పరిశు భ్రత పై దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీ లించి కేసుల దర్యాప్తు బాధితులకు న్యాయం జరిగేలా వేగవంతంగా ఉండాలని సూచిం చారు. పోలీసు వ్యవస్థ ప్రజ లకు న్యాయం చేసినప్పుడు, వ్యవస్థ పై ఉన్న నమ్మకం, విశ్వాసం మరింత ఉన్నత స్థానాలకు చేరుతుందని సూచించారు. ఆర్థిక నేరాలు జరగకుండా రాత్రి సమయాలలో మరింత పరిష్కంగా గస్తీ నిర్వహిస్తూ పెట్రోలింగ్ నిర్వహిస్తూ బీట్ సిస్టం ను పక్కడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్, ఎస్సై సాయన్న పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత






- సురక్షిత డ్రైవింగ్ ప్రమాదాల నివారణ
- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి
- ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు భద్రత మాసోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్

**మంచిర్యాల, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డి. జి. పి. మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి., రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసర మైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకలు దృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి



**కుమ్రంభీం కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్. ఐ. సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, గృహ నిర్మాణ శాఖ పి. డి. ప్రకాష్ రావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ.లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పనులు వేగవంతం చేసి పురోగతి సాధించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తమ పరిధిలో ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంకా ప్రారంభం కానీ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి తప్పనిసరిగా ఇంటి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పూర్తి అయిన ఇండ్లను గృహప్రవేశాల కొరకు సిద్ధం చేయాలని, గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాలపై పర్యవేక్షించి పనులు వేగవంతం చేసేలా కృషి చేయాలని తెలిపారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, గృహ నిర్మాణ శాఖ డిఈఈ వేణుగో పాల్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సమయపాలన మరిచిన అధికారులు

**భీంపూర్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండల పరిషత్ కార్యాలయం ఉదయం 10:30 గంటలు అవుతున్న తలుపులు తెరుచుకోలేదు. ఉదయం నుంచి ప్రజలు పనుల కోసం కార్యాలయలకు వచ్చిన, అధికారులు, సిబ్బంది ఎవరూ హాజరు కాలేదు. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయం సమయం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, సమయపాలన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

బాల్య వివాహల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా బాలల సంరక్షణ ఆ ధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం ష్యూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్పీఎల్ పాఠశాలలో బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ష్యూర్ ఎన్జీవో జిల్లా కో-ఆర్డినేటర్ వినోద్, సూపర్వైజర్ సంపత్ కిరణ్ తదితరులున్నారు.

## వివాహితకు వేధింపులు

### నిందితుడిని అరెస్టు చేసిన షీటీం

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

గత కొంత కాలంగా వివాహితను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్న నిందితుడిని షీటీం చాకచక్యంగా అరెస్టు చేసింది. మావల పీఎస్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తలించారు. షీటీం ఏఎస్ఐ బి.సుశీల తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన వివాహిత గతంలో ఒక సొసైటీలో పని చేసే సమయంలో సహోద్యోగి రోహిత్ హుస్సేన్ పరిచయం అయ్యాడు. ఆ పరిచయాన్ని ఆధారంగా చేసుకొని నిందితుడు ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. ఆమెపై తరచూ దాడులు చేయటంతో పాటు నగదును లాక్కునే వాడు. దీంతో బాధితురాలు తన సమస్యను షీటీం దృష్టికి తీసుకెళ్లడంతో నిందితుడిని అరెస్టు చేశారు. ఎవరైనా మహిళలను వేధింపులకు గురి చేస్తే 87126 59953 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

## భవిష్యత్తులో వ్యాపార వేత్తలుగా ఎదగాలి


### విద్యార్థులకు వ్యాపార అవకాశాలపై అవగాహన



**ముథోల్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**


ఇంజినీర్లు వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆర్జీయూకేటీ ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీదర్శన్ అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో వ్యాపార ఆసక్తి పెంచేలా, విజయవంతమైన ఎంట్రప్రెన్యూర్లుగా ఎదగడానికి మౌలిక నైపుణ్యాలు అందించే ప్రేరణాత్మక సదస్సు విజయవంతమైంది. ఇంచార్జీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రోత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల వినూత్న ఆలోచనలకు దోహదపడుతుందని మురళీదర్శన్ పేర్కొన్నారు. ఇ2, ఇ3 విద్యార్థులను ఆకర్షణీయ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రపంచీకరణ, సాంకేతిక పురోగతి, తెరిచిన మార్కెట్లు, ఆర్థిక సమీకరణలతో యువ ఆవిష్కర్తలకు ఉద్యోగాలు సృష్టించే అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. వ్యాపార ఆలోచనలు, ఎంట్రప్రెన్యూర్ పాత్ర, వ్యాపార స్థాపనలో రిస్కులు తీసుకోవడం మధ్య తేడాలను స్పష్టం చేశారు. కీలక లక్షణాలు, నైపుణ్యాలు విజయవంతమైన వ్యాపారవేత్తలకు సృజనాత్మకత, పట్టుదల, ఆత్మవిశ్వాసం, స్వాతంత్ర్యం, బాధ్య తాభావం, రిస్క్ తీరు అవసరమని వివరించారు. కమ్యూనికేషన్, సమస్యల పరిష్కారం, నిర్ణయ సామర్థ్యం, సాంకేతిక జ్ఞానం, మౌలిక వ్యాపార, మానవ సంబంధ నైపుణ్యాలపై దృష్టి సారించారు. సదస్సులో డిస్కవరీ, కాన్సెప్ట్ డెవలప్మెంట్, రిసోర్సింగ్, యాక్చువలైజేషన్, హార్వెస్టింగ్‌లతో ఐదు దశల వ్యాపార ప్రక్రియను వివరించారు. ఆలోచన నుంచి వృద్ధి వరకు మార్గదర్శకత్వం అందించారు. బిజినెస్ ప్లానింగ్, మార్కెట్ విశ్లేషణ, ఆర్థిక ప్రణాళిక, చట్టపరమైన అంశాలు, నిధులు సమీకరణ మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ కె.మహేశ్, ఐఐఈడీ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, ఎఫ్ఎస్ఐడీ ఎక్స్‌టర్నల్ లింకేజెస్ దిల్‌బహార్ పాల్గొన్నారు.

## 'రాజా సాబ్'
# యమ స్పీడ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్నది మోస్ట్ అవైటెడ్ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.ఇక ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. అయితే, ఈ పండుగ సీజన్‌లో చాలా సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడుతుండటంతో 'రాజాసాబ్' ఏమాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు జాగ్రత్త పడుతున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే రాజా సాబ్ చిత్రానికి సంబంధించిన సెన్సార్ పనులు ముగించేందుకు చిత్ర యూనిట్ కసరత్తు చేస్తోంది. ఈ సోమవారం లేదా మంగళవారం సెన్సార్‌కు రాజాసాబ్ చిత్రం వెళ్లనుంది.దీంతో వీలైనంత త్వరగా సెన్సార్ పనులు ముగించుకుని, ఆ తర్వాత ప్రమోషన్స్‌తో స్పీడందుకోవాలని మేకర్స్ భావిస్తున్నారు. ఇక ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. కాగా ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి. విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ఆంధ్ర కింగ్ కలెక్షన్స్ నిల్..



కొన్ని సినిమాలు థియేటర్లలో నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా.. కలెక్షన్ల పరంగా నిర్మాతలకు లాభాలు తెచ్చి పెడతాయి. అయితే మరికొన్ని చిత్రాలు మాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా సరే.. సరైన కలెక్షన్లు లేక నిర్మాతలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి చిత్రాలు ఓటీటీలోకి వస్తే అందులో కొన్ని మంచి సక్సెస్ సాధిస్తే.. మరికొన్ని ఆడియన్స్ ను మెప్పించలేక రేటింగ్ లో కూడా వెనకబడిపోతూ ఉంటాయి. ఇదిలా ఉండగా తాజాగా ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు.. అయితే అలాంటి సినిమా ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కి సిద్ధమవుతోంది. మరి ఆ చిత్రం ఏంటో ? ఓటీటీలోకి వస్తే దాని పరిస్థితి ఏంటో ఇప్పుడు చూద్దాం..

అదేదో కాదు ఓ వీరాభిమాని కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆంధ్ర కింగ్ తాలూకా. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర, ప్రముఖ యంగ్ హీరో రామ్, భాగ్యశ్రీ బోర్సే కథానాయకగా వచ్చిన చిత్రం ఇది. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రావడానికి సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫారం నెట్ ఫ్లిక్స్ వేదికగా క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది.మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేటర్లలో పాజిటివ్ టాకీ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు. మరి ఓటీటీలోకి క్రిస్మస్ సందర్భంగా రాబోతున్న ఈ సినిమాకి ఓటీటీ ప్రియులు ఎలాంటి విజయాన్ని అందిస్తారో చూడాలి.ఇక ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా స్టోరీ విషయానికి వస్తే.. "ఇందులో ఒక అగ్ర కథానాయకుడు సూర్య(ఉపేంద్ర ) తన వందవ సినిమా చేస్తుంటాడు. అభిమానులు ఆయనను ఆంధ్రా కింగ్ గా ఆరాధిస్తుంటారు. అయితే ఈ సినిమా ముందుకు కదలాలి అంటే మూడు కోట్లు అవసరం అవుతాయి. ఎంతో మందిని సూర్య సహాయం కోరతాడు. కానీ ఫలితం లభించదు. చివరికి తాను ఉంటున్న ఇల్లు, కార్లను కూడా అమ్మేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా ఈ సంఘర్షణ జరుగుతుండగానే.. ఆయన అకౌంట్ లోకి మూడు కోట్లు జమవుతాయి.ఆ డబ్బు తనకు వీరాభిమాని అయిన సాగర్ అకౌంట్ నుంచి జమ అయినట్లు తేలుతుంది.ఇకపోతే డబ్బులు సంపాదించే క్రమంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తనకు పరిచయం కూడా లేని ఆ అభిమాని డబ్బులు వేయడంతో ఆశ్చర్యానికి గురైన సూర్య.. ఎలాగైనా అభిమానిని కలవాలని బయలుదేరుతాడు. ఈ క్రమంలోనే తూర్పుగోదావరి జిల్లా ఓ లంక గ్రామానికి చెందిన సాగర్ గురించి సూర్యకు ఎలాంటి విషయాలు తెలిసాయి.ఆ తర్వాత సాగర్ మహాలక్ష్మి ప్రేమలో ఎలా పడతారు? అసలు ఆమె ఎవరు? తదితర విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.

# ఈసారి ఫోర్ ఇడియట్స్?



బాలీవుడ్ ప్రేక్షకుల్లో నవ్వులు పూయించి విశేషంగా ఆకట్టుకున్న చిత్రం '3 ఇడియట్స్'. రాజ్‌కుమార్ హిరాణీ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్, ఆర్.మాధవన్, శర్మన్ జోషి, కరీనాకపూర్ ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్న కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా దీనికి '4 ఇడియట్స్' అనే పేరును ఖరారు చేసినట్లు సమాచారం. "3 ఇడియట్స్' ప్రపంచాన్ని విస్తరించాలనే ఆలోచనలో ఉన్నారు దర్శకనిర్మాతలు. అందుకే '4 ఇడియట్స్' పేరుతో సీక్వెల్‌ను తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. మొదటి భాగంలోని నటీనటులు తమ పాత్రలను తిరిగి పోషించే అవకాశం ఉన్నప్పటికీ.. నాల్గో పాత్రను ఇంకా ఖరారు చేయలేదు. దీని కోసమే మరో హిందీ స్టార్‌ను రంగంలోకి దించే ప్రయత్నాలు చేస్తుంది చిత్రబృందం. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయ"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి ఈసారి నలుగురు ఇడియట్స్ తెరపై చేసే సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# బాలయ్య తాండవం 100 కోట్ల ఊచకోత

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే అఖండ 2 తాండవం. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ సినిమా బాలయ్య కెరీర్ లో సాలిడ్ ఓపెనింగ్స్ అందుకుంది. అక్కడ నుంచి డీసెంట్ రన్ ని కొనసాగిస్తూ వెళుతున్న ఈ సినిమా సక్సెస్ ఫుల్ వారం రన్ ని కంప్లీట్ చేసేసుకుంది.ఇలా డీసెంట్ బుకింగ్స్ తో కొనసాగుతున్న ఈ సినిమాతో బాలయ్య తన కెరీర్లో మరో 100 కోట్ల సినిమాని లిస్ట్ లో వేసుకున్నట్టు టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గత అఖండ 1 నుంచి మొదలు ఇప్పుడు అఖండ 2 వరకు తన నుంచి వచ్చిన ప్రతీ సినిమా 100 కోట్ల గ్రాస్ ని కంప్లీట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. సో ఒక రేర్ రికార్డు బాలయ్య కెరీర్లో పడింది అని చెప్పవచ్చు. ఇక అఖండ 2 లో సంయుక్త మీనన్, హర్షా లీ మల్హోత్రా అలాగే ఆది పినిశెట్టి తదితరులు నటించగా థమన్ సంగీతం అందించాడు. అలాగే 14 రీల్స్ ప్లస్ వారు నిర్మాణం వహించారు.

## దానికి ఓకే చెప్పకపోతే
# కెరీర్ ముగిసినట్టే



సినీ పరిశ్రమలో హీరోయిన్ల కెరీర్ అంటే చాలా తక్కువ కాలం ఉంటుందని, పెళ్లి లేదా వయసు పెరగడంతో ఆఫర్లు తగ్గుతాయని అందరూ అంటుంటారు. కానీ మిల్కీ బ్యూటీ తమన్నా మాత్రం గత 18 ఏళ్లుగా తన ఇమేజ్‌ను చెక్కుచెదరకుండా కాపాడుకుంటూ వస్తోంది. కెరీర్ ఆరంభంలో చాలా పద్ధతిగా, హోమ్లీ పాత్రలకే పరిమితమైన తమన్నా.. ఒకానొక దశలో తన స్ట్రాటజీని పూర్తిగా మార్చేసింది. ముఖ్యంగా '100% లవ్' సినిమాతో గ్లామర్ డోస్ పెంచి, మాస్ ఆడియన్స్‌కు ఫేవరెట్‌గా మారిపోయింది. ఆ సినిమాలో ఆమె చూపించిన గ్లామర్ ఒక్కసారిగా తన కెరీర్ గ్రాఫ్‌ను అమాంతం పైకి తీసుకెళ్లింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా ఇచ్చిన బూస్ట్‌తో.. బద్రీనాథ్, రచ్చ, కెమెరామెన్ గంగతో రాంబాబు వంటి మాస్ చిత్రాల్లో స్టార్ హీరోల పక్కన వరుస అవకాశాలు దక్కించుకుంది. నటిగా తనను తాను నిరూపించుకోవడానికి, కథ డిమాండ్ చేస్తే లిప్‌లాక్ సీన్లు లేదా ఇంటిమేట్ సీక్వెన్స్‌లకు ఏనాడూ అడ్డు చెప్పలేదని, అదే తన విజయ రహస్యమని ఆమె స్వయంగా చెప్పుకొచ్చింది. మొదట్లో కొన్ని కఠినమైన నిబంధనలు పెట్టుకున్నప్పటికీ, గ్లామర్ ఫీల్డ్‌లో పోటీని తట్టుకోవాలంటే కాలానుగుణంగా మారాలని ఆమె గ్రహించిందట. అదే మొండితనం చూపిస్తే ఇప్పుడు తాను ఈ స్థాయిలో ఉండే దాన్ని కాదని ఆమె నిజాయితీగా అంగీకరిస్తోంది.కేవలం వెండితెరపైనే కాకుండా, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ పై కూడా తమన్నా తన సత్తా చాటుతోంది. 'లస్ట్ స్టోరీస్ 2' వంటి వెబ్ సిరీస్‌లలో బోల్డ్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం లీడ్ హీరోయిన్‌గా మాత్రమే కాకుండా, 'జైలర్' వంటి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ (కావాలయ్యా) ద్వారా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఏ పాత్రనైనా, ఏ సాంగ్‌నైనా తనదైన గ్రేస్‌తో పండించడం వల్లే అటు కుర్రకారులో, ఇటు దర్శకుల్లో ఆమెకు ఎప్పుడు క్రేజ్ తగ్గడం లేదు. అలా.. తనను తాను రీ-ఇన్వెంట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్న తమన్నా, కొత్త హీరోయిన్లకు ఒక గైడ్‌లా నిలుస్తోంది.

# తప్పుకోవాల్సిందే..!

## సార్.. మారాలి మీ తీరు



■ ప్రభాత సమాచారం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

■ అధికార పార్టీ నాయకులకు తొత్తుగా మారిన వైనం.. ■ పట్టించుకోని ఉన్నతాధికారులు
■ కింది స్థాయి ఉద్యోగులకు నేరుగానే బెదిరింపులు ■ బెల్లంపల్లి మున్సిపాలిటీలో సమస్యల తిష్ఠ
■ చెత్తతో కంపు కొడుతున్న పలు వార్డులు ■ పారిశుధ్య లోపంతో జ్వరాల బారిన ప్రజలు
■ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ■ ప్రజల్లో అసహనం

**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటిలో నీచ రాజకీయ క్రీడకు తెర లేపారు ఆ అధికారి.. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన ఆ ఉన్నతాధికారే బ్యూరోక్రసీ వ్యవస్థ సిగ్గుపడే పరిస్థితిని తీసుకొచ్చారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఎవరు ఉన్నా.. కార్యనిర్వాహక వ్యవస్థలో పని చేసే వారంతా రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాలి. ప్రజల సంక్షేమమే ఎజెండాగా పని చేయాలి.** కానీ బెల్లంపల్లి మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా పరిస్థితులు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కొంత మంది అధికారుల వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. రాజకీయంగా ఒత్తిళ్లకు పాల్పడుతుండడం విస్తుగొల్పుతున్నది. మున్సిపాలిటీలో క్రియాశీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ వ్యవహార శైలి ఇప్పుడు పట్టణవాసుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ అధికారులుగా నిర్వర్తించాల్సిన బాధ్యతలను వదిలి అధికార పార్టీకి నాయకులకు తొత్తుగా వ్యవహరించడం సరికాదని బెల్లంపల్లి పట్టణ ప్రజలు వాపోతున్నారు.

సార్.. మారాలి మీ తీరు అంటూ బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ పనితీరుపై బెల్లంపల్లి పట్టణ ప్రజలు బాహాటంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా సర్టిఫికేటు, నల్లా కనెక్షన్, ఇంటి పన్నుల వివరాలు వంటివి కావాలంటే వారాల తరబడి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగితే తప్ప పనులు జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి వెళితే ఇక్కడికెందుకు వచ్చారు.. అక్కడికి పోండి అంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోనీ పనైనా చేస్తారా అంటే అదీ లేదు. ఎవరికి చెప్పుకోవాలో, ఎలా చెప్పుకోవాలో తెలియడం లేదని వివిధ పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న సర్టిఫికెట్ల దగ్గర కాలనీ గృహాల కేటాయింపు, అందులో ఏర్పడే వివాదాల పరిష్కారం వంటి అనేక అంశాల్లో విపరీతమైన జాప్యం చేస్తున్నారని, అదే అధికారి పార్టీ నాయకులకు సంబంధించిన ఎవరైనా వస్తే మాత్రం కమిషనర్ ఆదేశాల మేరకు వెంటనే పనులు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సిందిపోయి అధికార పార్టీ నేతలకు, వారిత అనుచరులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలు వెల్లవెత్తుతున్నాయి..

**బెల్లంపల్లి మున్సిపాలిటీలో సమస్యల తిష్ఠ...**

ఇక బెల్లంపల్లి మున్సిపాలిటీలో సమస్యలు పేరుకు పోయాయి. మున్సిపాలిటీలోని ప్రజలు కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు, డంపింగ్‌యార్డు లేకపోవడంతో సమస్యలు ప్రధానంగా ప్రజలను పట్టి పీడిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఈ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారన్న అపవాదులు లేకపోలేదు.. దీనికి తోడు అధికారుల సమన్వయలోపంతో మున్సిపల్ నిధులు అభివృద్ధికి కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతోంద ని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెత్తతో కంపు కొడుతున్న పలు వార్డులు...**

బెల్లంపల్లి మున్సిపాలిటీలో మొత్తం 34 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లోని ప్రజలు దశాబ్ద కాలంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదావరి నీటి కోసం పట్టణ ప్రజలు ఎదురు చూస్తూనే ఉన్నారు. పట్టణ ప్రజలకు గోదావరి నీరు అందించేందుకు 2011లో రూ.18 కోట్లతో ఎల్లంపల్లి నుంచి బెల్లంపల్లికి గోదావరి తాగునీటి పథకం చేపట్టారు. ఇందుకు సంబంధించి పట్టణంలోని రైల్వేస్టేషన్ ముందు ఓవర్ హెడ్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్ నిర్మించారు. 2014లో పనులు పూర్తయినప్పటికీ చాలా చోట్ల పైపులైన్‌లకు లీకేజీలు ఏర్పడడంతో నీరు రాకుండా నిలిచిపోయింది. రైల్వేస్టేషన్ ఎదుట ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు ముందు చూపు లేకుం డా నిర్మించడంతో వర్షాకాలం నీటిలో మునిగిపోతున్నాయి. రూ.18 కోట్లు వ్యయం చేసినా ఈ పథకం 13ఏండ్లుగా నిరుపయోగంగానే ఉండడం గమనార్హం. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం కింద మున్సి పాలిటీలో ప్రజలకు తాగునీరందించేందుకు రూ. 31కోట్ల నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం ప్రజలకు మిషన్ భగీరథ నీరు మూడు రోజులకు ఒకసారి వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పేరుకుపోతున్న చెత్తాచెదారం..**

పలు వార్డుల్లో ఎక్కడ చూసినా ఇండ్ల పరిసరాల్లో, రోడ్ల పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ గాడి తప్పుతోంది. ప్రధానంగా పట్టణంలో డంపింగ్‌యార్డు లేకపోవడంతో ఇళ్లల్లో పోగు చేసిన చెత్తను పారిశుధ్య కార్మికులు ఆటో ట్రాలీల ద్వారా ఖాళీ స్థలాల్లో విచ్చల విడిగా పడేస్తున్నారు. అలాగే కొందరు కాలనీ వాసులు డ్రైనేజీలు, ఖాళీ స్థలల్లో చెత్త వేయడంతో మురిగి కంపు కొడుతుంది. దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయని అయినా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

**ముందుచూపు లేకుండా..**

ముందు చూపు లేకుండా బెల్లంపల్లి మున్సిపాలిటీ నిధులు వినియోగిస్తుండడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వెనకాల దాదాపు రూ.2 కోట్లకుపైగా మున్సిపల్ నిధులతో డంపింగ్ యార్డును నిర్మించారు. ఈ డంపింగ్‌యార్డు కొన్ని నెలల పాటు ఉపయోగపడింది. ఉపయోగపడిన రోజుల్లో సైతం ఇళ్ల పరిసరాలకు డంపింగ్‌యార్డు దగ్గరగా ఉండడంతో చెత్తను కాల్చివేసినప్పుడు స్థానిక ప్రజలు రసాయనాల పొగతో వ్యాధుల బారిన పడ్డారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 350 ఎకరాల్లో ఫుడ్‌జోన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ జోన్ ఏర్పాటు చేసిన స్థలంలోనే డంపిగ్‌యార్డు ఉండడంతో ప్రస్తుతం ఈ డంపింగ్‌యార్డును ఉపయోగించడం లేదు. అలాగే చెత్త సేకరణ కోసం రెండేండ్ల క్రితం మున్సిపల్ నిధుల నుంచి రూ.20 లక్షలతో డోజర్ ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ డోజర్ ట్రాక్టర్‌తో చిన్న చిన్న పనులు మాత్రమే చేయాలి. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇష్టం వచ్చినట్లు పెద్ద కట్టడాలు కూల్చడం, గుంతలు పూడ్చడం చేయడంతో పాడైపోయి మూలన పడింది. అలాగే చెత్త సేకరణకు నిర్వహించే ట్రాక్టర్‌లు, ఆటో ట్రాలీలు ఒక్కో దానికి రూ.4 లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. ఇందులో దాదాపు 10కిపైగా చెత్త ట్రాలీలు చిన్న చిన్న మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో మూలన పడ్డాయి. అలాగే వీధి వ్యాపారుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి షెడ్లను ఏర్పాటు చేశారు. ఇందులోనూ అవినీతి, అక్రమాలు జరిగాయని, రాజకీయ పలుకుడి ఉన్నవారికే షెడ్లను కేటాయించారని మున్సిపల్ కమిషనర్‌పై చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సమన్వయ లోపంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతోంది. కాగా మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీ నేతలతో సన్నిహితంగా మెలగడం, కొంత మందికి మాత్రమే అడిగిన పనులు చేస్తున్నారని విపక్ష పార్టీ నేతలు సైతం ధ్వజమెత్తుతున్నారు. విభేధాలు, ఆధిపత్య పోరుతో పాలన గాడి తప్పుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులతో ఆయన సమన్వయలోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**అర్జీలు ఇవ్వడానికీ అవస్థలు తప్పడంలేదంటున్న వైనం...**

మున్సిపాల్టీ పరిధిలో మొత్తం 34 వార్డులు ఉన్నాయి. పలు వార్డుల్లో సమస్యలు తాడవిస్తున్నాయి.. అయితే ఈ సమస్యలను సంబంధిత అధికారులకు చెప్పుకోవడానికి వచ్చిన పట్టణ ప్రజలకు నిరాశే మిగులుతోంది.. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో పట్టణ ప్రజలు సతమతమవుతున్నారు. దీనికి తోడు సిబ్బంది సైతం అందుబాటులో ఉండడం లేదని, సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విధుల్లో ఉండాలి. ఏదైనా ప్రభుత్వ లేదా ఇతర అత్యవసర సమయాల్లో బయటకు వెల్లాల్సి ఉంటే కచ్చితంగా బుక్‌లో కారణం రాసి వెళ్లాలి. అయితే కమిషనర్ కార్యాలయంలో ఉండకపోవడంతో కొందరు మున్సిపల్ ఉద్యోగులు దీనిని ఆసరాగా చేసుకొని ప్రభుత్వాన్ని, ప్రజలను మోసగిస్తున్నారు. కార్యాలయానికి రావడంతోనే ఏదో ప్రభుత్వ కార్యక్రమం అంటూ సాకు చెప్పి బయటకు వెళ్లిసొంత పనుల్లో నిమగ్నమవుతున్నారు. వివిధ సేవలపై వచ్చే అర్జీదారులకు చుక్కలు కనబడుతున్నాయి. కమిషనర్ సారే అందుబాటులో లేకుంటే కింది స్థాయి ఉద్యోగులూ అడిగేవారే లేక పోవడంతో ఇష్టానుసారంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ నాయకులకు అండగా...**

బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న భూ అక్రమణల విషయంలో కూడా కమిషనర్ పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికార పార్టీకి చెందిన కొంత మంది రాజకీయ నాయకుల ఆదేశాల మేరకు కమిషనర్ పనులు చేస్తున్నారని విపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల బెల్లంపల్లి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల పట్ల పట్టణ ప్రజలు, వ్యాపారుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ విషయంలోనూ మున్సిపల్ కమిషనర్ మౌనం పట్ల వ్యాపారులు, పట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో సామాన్య ప్రజలు, చిరువ్యాపారులకు అండగా నిలవాల్సిన కమిషనర్ అధికార పార్టీకి చెందిన నాయకుల అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**పట్టించుకోని ఉన్నతాధికారులు..**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ పనితీరుపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అందని ఆయుష్ సేవలు అంతంతే

**జైనూర్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

ఆయుష్ ఆయుర్వేదం యోగా యునానీ (హోమియో) విభాగంలోని వైద్య సేవలు జిల్లాలో అంతంత మాత్రంగానే అందుతున్నాయి. సంప్రదాయ వైద్యాన్ని బలోపేతం చేయాలనే భావనంతో కేంద్ర ప్రభుత్వం వీటిని ప్రారంభించినా క్షేత్ర స్థాయికి వచ్చే సరికి ఆశించిన ఫలితం దక్కడం లేదు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎన్‌హెచ్‌ఎం పరిధిలో ఈ కేంద్రాలు కొనసాగుతున్నా వైద్యుల ఖాళీలు, మందుల కొరత వెక్కిరిస్తోంది. ఈ విభాగం సేవల కోసం బాధితులు ఆసక్తి చూపుతున్నా ప్రభుత్వ పరంగా వసతులు, సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రైవేటును ఆశ్రయించాల్సిన పరిస్థితి. ఆయూష్ కేంద్రాలు పీహెచ్‌సీలల్లోనే కొనసాగుతున్నాయి. పక్కనున్న మంచిర్యాల పట్టణంలో హోమియో ఆయుష్ ఆయుర్వేదం క్లినిక్‌లు పదుల కొద్దీ ఉండడంతో జిల్లా వాసులు అటు వైపు వెళ్ళాల్సి వస్తోంది. ఆయుష్ కేంద్రాలు పీహెచ్‌సీలు. సీహెచ్ సీలలో కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో వాటి మనుగ డ కోసం సిబ్బంది మందుల కొరత లేదన్నట్లుగా చూపించేం దుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్య లను ఆధిగమించేందుకు పీహెచ్‌సీకి వచ్చే వారినే కొందరిని ఆయూష్ వైద్యం పొందుతున్నట్లు వివరాలు నమోదు చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని పలు కేంద్రాల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 20 కేంద్రాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఖాళీలు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.



# విద్యార్థులు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి





- లక్ష్యసాధనకు కష్టపడి చదవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాలికల ఉన్నతవిద్యకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు స్వెటర్లు, షూస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికల ఉన్నతవిద్యకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్యంతో ఉంటె చదువుపై ఆసక్తి తగ్గుతుందని అన్నారు. విద్యార్థుల సంరక్షణ కోసం స్వెటర్లు, షూస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ చదివే విద్యార్థులు జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలుస్తున్నారని, ఎక్కవ కస్టపడి రాష్ట్రస్థాయిలో టాపర్ గా నిలవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి గత పరీక్షల మోడల్ ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారికి సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 10/10 జిపిఏ సాధించడం వల్ల నీట్, ఐఐటి, జేఈఈ వంటి కోర్సులు ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చని, ప్రభుత్వ విద్య సంస్థల్లో సీటు లభిస్తే పోషకులపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై, అవగాహన కల్పించి వారి భవిష్యత్తుకు మార్గం చూపాలని తెలిపారు. ఇటీవల భీంపూర్ మండల విద్యార్థిని క్యాట్ పరీక్షలో రాణించి ఢిల్లీ యూనివర్సిటీలో సీటు పొంది న్యాయవిద్యా (లా) చదివే అవకాశం పొందిందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు



ఆడపిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నతంగా రాణించేందుకు తోడ్పాటునందించాలని కలెక్టర్ కోరారు. ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, మామిడిగూడా ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా కిచెన్ షెడ్ లో మరమ్మతులు, వేడి నీటి కోసం గ్రీసర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు దృష్టి మరల్చకుండా మంచిగా చదవాలనే ఉద్దేశంతో అన్ని వసతులు చేస్తున్నాం అన్నారు. విద్యార్థులు తినే ముందు చేతులు కడుక్కొని భోజనం చేయాలనీ, 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేయకుండా వారి ఉన్నత విద్య చదివేందుకు గ్రామస్తులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే జనవరి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించే ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డిడి అంబాజీ, ఏటిడిఓ నిహారిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల రక్షణకు యాజమాన్యం చర్యలు



**రెబ్బెన, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ఉద్యోగుల రక్షణ కోసం సింగరేణి యాజ మాన్యం పటిష్టమైన చర్యలు చేపడుతోందని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జీఎం (ఈఅండం) దామోదర్ రావు అన్నారు. ఈనెల 9వ తేదీన మొదలైన 56వ రక్షణ పక్షోత్సవాలు శనివారం ముగిశాయి. చివరిరోజు తనిఖీ బృందం బెల్లంపల్లి ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించారు. ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డితో కలిసి వర్క్‌షాప్‌ను సందర్శించి ఉద్యోగుల రక్షణ కోసం చేపడుతున్న రక్షణ చర్యలను పరిశీలించారు. తనిఖీ బృందం కన్వీనర్ మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. ఇంటి నుంచే రక్షణ పరికరాలు ధరించి విధులకు హాజరుకావాలని సూచించారు. ఏరియా జీఎం మాట్లాడుతూ ఏరియా వర్క్‌షాప్‌కు ఇప్పటి వరకు ప్రమాదరహిత వర్క్‌షాప్‌గా పేరు ఉందని భవిష్యత్తులోనూ ఇదే పరంపర కొనసాగించాలన్నారు. కార్మికులు, సిబ్బంది సంస్థ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం కళాకారులు పాటలు, నాటికల ద్వారా రక్షణ ప్రాముఖ్యత వివ రించారు. ప్రథమ చికిత్స చేసే విధానాన్ని పరిశీలించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జీఎం సేఫ్టీ రఘుకుమార్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఇన్చార్జి ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి రాజ మల్లు, డాక్టర్ మురళీ మోహన్, ఏరియా వర్క్‌షాప్ హెచ్‌డీ జ్ఞానేశ్వర్, రక్షణ తనిఖీ బృందం సభ్యులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

### మాతా శిశు సంరక్షణ జాయింట్ డైరెక్టర్ డా.సుధీర

**కాసిపేట, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని మాతా శిశు సంరక్షణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర సూచించారు. జిల్లాలో మాతాశిశు సంరక్షణ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా శనివారం కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ సుధీర మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుతుందని, గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకు రావడంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తల పాత్ర ముఖ్యమైందన్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగడం లేదన్నారు. గర్భిణులను వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా చూడాలని సూచించారు. జిల్లాలో పెరుగుతున్న సిజేరియన్ కేసులపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సీసెక్షన్ ఆడిట్ రిపోర్టులను పరిశీలించారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు ఆసుపత్రి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై శాఖపరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని ఉపకేంద్రాల్లో అందిస్తున్న వ్యాక్సినేషన్, గర్భవతుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాతా శిశు మరణాలను తగ్గించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్, మాతాశిశు సంరక్షణ వైద్యురాలు సుదీర సూచించారు. శనివారం బెల్లంప ల్లిలోని వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిని జాతీయ ఆరోగ్యమిషన్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పద్మజ, వైద్య సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను పర్యావేక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాక అధికారిణి అనిత, వైద్యులు భీష్మ, శ్రీధర్, అరుణ పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**
సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. అప్రమత్తతోనే అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లాలోని సైబర్ బృందాలచే "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్లో వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న సందర్భాలపై వివరణను అందించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ముఖ్యంగా థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్‌లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చోరీకి గురవుతుందని,



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- తెలియని అప్లికేషన్లలో అనుమతులను ఇవ్వొద్దు
- సైబర్ నేరాలకు వెంటనే 1930కు సంప్రదించాలి
- వారం జిల్లాలో 22 ఫిర్యాదులు నమోదు

దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్‌కి పాల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లు వినియోగాన్ని నిరోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేసుకోకుండా ఉండాలని తెలిపారు. ఈ అప్లికేషన్లలో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏపీకె ఫైల్స్ ఉంటాయని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా నందు జాబ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హెూం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ లతో సందేశాలతో కూడిన ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమాజంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువతను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తుంటారని తెలిపారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా సైబర్ బృందం "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహనతో ఉన్నటువంటి పోస్టర్లను ఆవిష్కరించారు. సమాజంలో అధికారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఏఎస్పి పి మౌనిక, సైబర్ క్రైమ్ బృంద సభ్యులు ఎఎస్ఐ సురేందర్, ఏసుదాస్, ఆహత్, శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గ శివారులో పెద్దపులి అలజడి

**డప్పు చాటింపు వేయించి అలెర్ట్**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**కాసిపేట, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు. కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గ గూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# రోడ్డెక్కిన కేజీబీవీ విద్యార్థులు

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు**

**ఎస్వో తమకు వద్దంటూ విద్యార్థుల ఆందోళన**

**కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలని డిమాండ్**





**వాంకిడి, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పని చేస్తున్న ఎస్వో(స్పెషల్ ఆఫీసర్)ను తొలగించాలని శనివారం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ధర్నా చేశారు. అనుచిత వ్యాఖ్యలతో ఎస్వో తమను మానసిక వేధింపులకు గురి చేస్తోందని శనివారం తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. తల్లిదండ్రులతో కలిసి మూకుమ్మడిగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 'ఈ ఎస్వో మేడం మాకు వద్దంటే.. వద్దు.. కలెక్టర్ రావాలే, మాకు న్యాయం చేయాలే' అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. ఎస్వో మేడం కొంతకాలంగా తీవ్ర పదజాలతో దూషిస్తోందని, దీని వల్ల తాము చదువుపై దృష్టి పెట్టలేక పోతున్నామని ఆవేదన చెందారు. జ్యోతిబాపూలే చిత్రపటం ఎందుకు పెడుతున్నారు అంటూ బయట పడేసి మమ్ములను మాలీ కూలం పేరుతో దూషిస్తుందని విద్యార్థినులు ఆవేదనంగా చెప్పారు ఎస్వో తమను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా తమతో పనులు చేయిస్తున్నదని ఆరోపించారు. ఎస్వోను తొలగించకపోతే ఇళ్లకు వెళ్తామే తప్ప పాఠశాలలో మాత్రం ఉండమని తేల్చిచెప్పారు. సెక్టోరల్ అధికారులు భాగ్యలక్ష్మి, ఆబిద్అలి, ఎస్సై మహెం దర్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోని విద్యార్థినులతో చర్చలు జరిపారు. తమ పట్ల ఎస్వో వ్యవహారిస్తున్న దురుసు ప్రవర్తనను సెక్టోరల్ అధికారులకు, ఎస్సైకు విద్యార్థినులు వివరించారు. విద్యార్థినులు చెప్పిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎస్వోపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ఎస్వో సెలవుపై వెళ్లిందని అందరు పాఠశాలకు వెళ్లాలని చెప్పడంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు. విద్యార్థినులు చేసిన ఆందోళన కార్యక్రమానికి విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఎస్వో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్వో పై చర్యలు తీసుకోవాలని సెక్టోరల్ అధికారులకు, డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



# నా ఇంటి ముందు నుంచి వెళ్లొద్దు!

**రోడ్డుపై అడ్డంగా ఎద్దుల బండ్లు..**

**చిన్నబుగ్గారంలో ఓడిన సర్పంచ్ అభ్యర్థి భర్త నిర్వాకం**

**గ్రామస్థులతో గొడవ - అడ్డకునేందుకు వచ్చిన పోలీసులపై దాడి**

**నేరడిగొండ, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**

సర్పంచ్ ఎన్నికల్లో తమకు గ్రామస్థులు ఓటేయకుండా.. ఓటమికి కారణమయ్యారని, వారు తన ఇంటి ముందు నుంచి వెళ్లకుండా సర్పంచ్ అభ్యర్థి భర్త రోడ్డుపై ఎడ్లబండ్లను అడ్డంగా ఉంచాడు. గ్రామస్థులు అభ్యంతరం చెప్పడంతో వారితో గొడవకు దిగాడు. ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో పోలీసులు చేరుకుని, చెదరగొట్టే ప్రయత్నం చేయగా వారిపై నా రాయితో దాడి చేశాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా చిన్నబుగ్గారంలో శనివారం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం చిన్న బుగ్గారం పంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు మహిళా అభ్యర్థులు సర్పంచ్ కోసం పోటీ చేశారు. అందులో ఓడిపోయిన ఓ అభ్యర్థి భర్త మోహన్.. గ్రామస్థుల్లో కొంద రు తనకు ఓటు వేయలేదనే అక్కసుతో తన ఇంటి ముందు ఉన్న రోడ్డు గుండా నడవకుండా ఎడ్లబండ్లను అడ్డుపెట్టాడు. దీంతో గ్రామస్థులు వచ్చి అభ్యంతరం తెలుపడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్సై ఇమ్రాన్ సిబ్బందితో కలిసి వెళ్లి ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మోహన్ పోలీసులపైనే ఎదురుతిరిగి, బండరాయితో కొట్టడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘర్షణలో ఓ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆలోచన సామర్థ్యం

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY





**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**


పట్టణంలోని కాన్వెంటు పాఠశాలలో రెండు రోజుల పాటు కొనసాగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్-విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్యా-వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, వారు సమాజ సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. వినూత్న ఆవిష్కరణల విభాగంలో తెలంగాణలో ఐదవ స్థానం సాధించడం ప్రత్యేక గర్వకారణమని చెప్పారు. అలాగే, రాష్ట్ర స్థాయి పోటీలు కామారెడ్డిలో జరగనున్నందున, విద్యార్థులను జాతీయ స్థాయికి ఆవిష్కరణలు ఎంపిక అయ్యేలా సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రదర్శనలో మొత్తం దాదాపు 600 ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఇందులో వైజ్ఞానిక విభాగం- 555, ఇన్స్పైర్ విభాగం-46 ఎగ్జిబిట్లు ఏర్పాటు చేసారు. సైన్స్ ఫెయిర్ విభాగం-50, ఇన్స్పైర్ విభాగం-5 ప్రత్యేక ప్రదర్శనలను ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీఈఓ రాజేశ్వర్, ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ మారియ రోజ్, సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైల్వేలైన్ డీపీఆర్ ఆమోదించండి

**రైల్వేబోర్డు చైర్మన్‌ను కలిసిన ఎంపీ నగేశ్**

**త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని వినతి**

**ఆదిలాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా మీదుగా ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతిపాదించిన రైల్వే లైన్‌కు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) పూర్తయిందని, త్వరగా ఆమోదించాలని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ రైల్వేబోర్డును కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో శనివారం రైల్వేబోర్డు చైర్మన్ సతీష్‌కుమార్‌ను కలిశారు. ఆర్మూర్ నిర్మల్-ఆదిలాబాద్ రైల్వేలైన్ కోసం దక్షిణ మధ్య రైల్వే డీపీఆర్ పూర్తిచేసి బోర్డుకు పంపిందని తెలిపారు. ఈ నివే దికను త్వరగా ఆమోదించాలని విన్నవించారు. రెబ్బెన వద్ద ఎల్సీ-71 రోడ్ ఓవర్ బ్రిడ్జి కోసం టెండర్లను ప్రారంభించాలని కోరారు. డీపీఆర్ ఆమోదంపై రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ నగేష్ తెలిపారు. జిల్లా మీదుగా రైల్వేలైన్ నిర్మాణంలో ఇదే కీలక ప్రక్రియ. మూడు జిల్లాలను కలుపుతూ 136.50కి లోమీటర్ల ఆర్మూర్-నిర్మల్-ఆదిలాబాద్ లైన్ నిర్మాణానికి రూ.4,300కోట్ల అంచనాతో డీపీఆర్ పూర్తి చేశారు. ఇందులో రైల్వేబోర్డు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా క్లియరెన్స్ కోసం పంపిస్తే ఇక రైల్వేలైన్‌కు పచ్చజెండా ఊపినట్లేనని అధికారులు పేర్కొంటున్నారు.